సాక్షి
బాపట్ల
మంగళవారం । 30 । జనవరి । 2024



ఘనంగా రామయోగి స్వామి తిరునాళ్ల

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్లలో పొట్లపాడు రామయోగిస్వామి తిరునాళ్ల ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.



వీనుల విందుగా వేణుగాన కచేరి

పాత గుంటూరు: త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీపురంలో త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం పలు కచేరీలు అలరించాయి.



దుర్గమ్మకు బంగారు గాజులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపైన కొలువైఉన్న దుర్గమ్మకు తాడేపల్లిగూడెంకు చెందిన భక్తులు సోమవారం బంగారు గాజులను కానుకగా సమర్పించారు.

న్యూస్‌రీల్

నేటి నుంచి జగనన్న స్థలాల రిజిస్ట్రేషన్లు



గుంటూరు వెస్ట్ : నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లను మంగళవారం నుంచి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ నుంచి సోమవారం వర్చువల్ విధానంలో అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1.43 లక్షల ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. నిర్దేశించిన సచివాలయం క్లస్టర్లలో పట్టాలున్న అందరికీ రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి హద్దులు, మ్యాపింగ్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. వచ్చే నెల 9 నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొత్తం పూర్తి చేసేందుకు కావాల్సిన సిబ్బంది, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్లకు వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించాలన్నారు. సిబ్బంది కొంత ఎక్కువ పని చేయాల్సి ఉంటుందని, దీనిని బాధ్యతగా భావించాలని తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్, రబీ పంట రుణాలకు నిర్దిష్ట విధానాలు

గుంటూరు వెస్ట్ : ఈ ఏడాది ఖరీఫ్ సహా రానున్న రబీకి పంట రుణాలు అందించేందుకు నిర్దిష్ట విధానాలు అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో నిర్వహించిన టెక్నికల్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ టెక్నికల్ కమిటీ నిర్ణయం మేరకు రుణాలు అందించాలన్నారు. రైతులకు ఇబ్బంది రాకుండా అన్ని రకాల పంటలతోపాటు కౌలు రుణాలు అందించాలన్నారు. సమావేశంలో ఎల్‌డీఎం మహీపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు, జీడీసీసీ బ్యాంకు సీఈఓ కృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు.

యార్డుకు 1,05,823 బస్తాల మిర్చి




కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 1,05,823 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 98,079 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.20,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 21,500 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.13,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 67,096 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

నేడు జెడ్పీలో భేటీ కానున్న స్థాయీ సంఘాలు

గుంటూరు ఎడ్యుకేషన్ : ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘాలు మంగళవారం ఉదయం 10 గంటలకు జెడ్పీ కార్యాలయంలో భేటీ కానున్నాయి. ఈ సందర్భంగా ప్రణాళిక–ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, విద్య–వైద్యం, అభివృద్ధి పనులకు సంబంధించిన 1, 2, 4, 7వ స్థాయీ సంఘ సమావేశాలు జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరగనున్నాయి. అదే విధంగా వ్యవసాయంపై 3వ స్థాయీ సంఘం జెడ్పీ వైస్ చైర్మన్ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, స్త్రీ–శిశు సంక్షేమంపై 5వ స్థాయీ సంఘం తెనాలి జెడ్పీటీసీ పిల్లి ఉమా ప్రణతి, సాంఘిక సంక్షేమంపై 6వ స్థాయీ సంఘం జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బత్తుల అనురాధ అధ్యక్షతన జరగనున్నాయి. స్థాయీ సంఘ సమావేశాలకు ఆయా సంఘాల సభ్యులతో పాటు మూడు జిల్లాల పరిధిలోని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాలని సీఈవో జె.మోహనరావు సూచించారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 520.20 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 22,736, ఎస్‌ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 822.80 అడుగుల వద్ద ఉంది.

మార్మోగిన సామాజిక నినాదం

సామాజిక సాధికార యాత్రకు పోటెత్తిన జనం

చిలకలూరిపేట సామాజిక జన సంద్రమైంది. పెద్దఎత్తున తరలివచ్చిన జనం సాధికార నినాదాన్ని చాటారు. గత పెత్తందారీ మనస్తత్వం గల పాలకులచే నిరాదరణకు, హేళనలకు, చిన్నచూపునకు గురైన వైనాన్ని.. నేడు తమకు అన్నివిధాలుగా ప్రాధాన్యతనిస్తున్న జగనన్న పాలనలో సగర్వంగా.. ఆత్మగౌరవంగా తలెత్తుకు తిరుగుతున్న వైనాన్ని పోల్చి చూస్తూ.. పదం పదం కలిపి కదం తొక్కారు. జై జగన్.. జైజై జగన్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా.. పెత్తందార్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా నినదించారు.

- జనసంద్రమైన చిలకలూరిపేట
- సామాజిక సాధికారతను నలుదిశలా చాటిన పార్టీ శ్రేణులు
- మహనీయులకు నివాళులు.. పలు వర్గాల ఆత్మీయ సత్కారాలు
- యాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం
- నాయకుల ప్రసంగాలకు జేజేలు



బస్సుపై నుంచి అభివాదం చేస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రి విడదల రజని, సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు

చిలకలూరిపేట: సామాజిక చైతన్యం నినాదంతో చిలకలూరిపేట మార్మోగింది. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో వివరించేందుకు.. సంక్షేమ ఫలాల లబ్ధిని తెలియజేసేందుకు.. సుపరిపాలనకు అండగా నిలిచేందుకు.. రాబోయే ఎన్నికల్లో ప్రజలకు మార్గదర్శనం చేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్రకు, బహిరంగ సభకు చిలకలూరిపేట ప్రజానీకం పోటెత్తింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో సోమవారం సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు బస్సుయాత్రకు ఇతర ఉన్నతవర్గాలు సైతం తరలిరావడంతో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. అంచనాలకు మించి జనం తరలి రావడంతో యాత్ర విజయవంతమైంది.

భారీగా ర్యాలీ..

బస్సుయాత్ర జాతీయ రహదారి పక్కన ఉన్న కొత్త వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం నుంచి భారీ ర్యాలీగా కోయ నృత్యాలు, కేరళ సాంప్రదాయ నృత్యాలు, తీన్‌మార్ డోలక్ వాయిద్యాలతో సంబరంగా కొనసాగింది. యాత్రలో వైఎస్సార్ సీపీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభలో పార్లమెంటరీ పార్టీ నేత వేణుంబాక విజయసాయిరెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, పార్టీ గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు పాల్గొన్నారు.

మహనీయులకు నివాళులు...

తొలుత ఎన్ఆర్‌టీ సెంటర్‌కు చేరుకుని అక్కడ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి క్రేన్ సహాయంతో గజమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి భాస్కర్ సెంటర్‌కు చేరుకుని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు నివాళులర్పించారు. తదుపరి అమరజీవి పొట్టి శ్రీరాములు, డాక్టర్ ఎస్.జాన్‌డేవిడ్ విగ్రహాలకు నివాళులర్పించారు. చౌత్రా సెంటర్లో ఆర్యవైశ్యులు, రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద ముస్లిం, ఎస్సీ వర్గీయులు యాత్రలో పాల్గొన్న నాయకులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. అక్కడినుంచి కళామందిర్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ వద్దకు నాయకులు చేరుకున్నారు.



మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి రజని, ఎంపీ విజయసాయి రెడ్డి, మల్లెల రాజేష్‌నాయుడు

అక్కడ సభ వేదిక పై నుంచి మంత్రి విడదల రజిని, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా, ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, కుంభా రవిబాబు ప్రసంగించారు. నాయకుల ప్రసంగాలకు ప్రజలు హర్షధ్వానాలు పలికారు.

జగనన్న సంకల్పం గొప్పది...

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించాలన్న జగనన్న సంకల్పం గొప్పదని కొనియాడారు. గతంలో ఎవరైతే ముఖ్యమంత్రిగా ఉంటారో ఆ సామాజిక వర్గం వారికి మాత్రమే పరిపాలనలో అధికశాతం వాటా దక్కేదని, అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు పరిపాలనలో సముచిత స్థానం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న పాలనలో సొంత ఆస్తి లేని వారంటూ లేరన్నారు. జగనన్న కాలనీల పేరున రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమందికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇచ్చి ఆస్తిహక్కు కల్పించారని కొనియాడారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, స్టేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగార్జున యాదవ్, మైనార్టీ కార్పొరేషన్ రీజినల్ కో–ఆర్డినేటర్ షేక్ హుస్సేన్, కృష్ణబలిజ, పూసల బలిజ కార్పొరేషన్ చైర్మన్ కోలా భవాని, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ అల్లీమియా, ఎంపీపీలు పిడతల ఝాన్సీ, తలతోటి రాణి, నాయకులు పాల్గొన్నారు.

'సాధికార' సైడ్‌లైట్స్...

- సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి పక్కన ఉన్న చిలకలూరిపేట కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు వద్దకు వైఎస్సార్ సీపీ జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డి, మంత్రి విడదల రజని, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, కుంభా రవిబాబు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడులు మధ్యాహ్నం 3.50 గంటలకు చేరుకున్నారు.
- సాయంత్రం 4 గంటల నుంచి 4.45 వరకు వివిధ వర్గాలకు చెందిన తటస్థులతో సమావేశం నిర్వహించారు.
- సాయంత్రం 4.50 గంటల నుంచి 5.05 వరకు విలేకర్ల సమావేశం నిర్వహించారు
- సాయంత్రం 5.15 గంటల నుంచి బస్సు యాత్ర ప్రారంభమై సాయంత్రం 6.40కు పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ వేదిక వద్దకు చేరుకుంది.
- బహిరంగ సభ సాయంత్రం 6.50 గంటలకు ప్రారంభమై రాత్రి 7.50 గంటల వరకు కొనసాగింది.

మహిళల కుటుంబాల్లో వెలుగులు

- నాలుగో విడత ఆసరా కింద చీరాల మున్సిపాలిటీ పరిధిలో 957 స్వయం సహాయక సంఘాలకు రూ.6.50 కోట్లు జమ
- రానున్న ఎన్నికల్లో చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురేద్దాం
- పార్టీ చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్
- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కార్యక్రమంలో మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త వెంకటేష్

చీరాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్లుగా ఆసరా నిధులు పంపిణీ చేస్తూ డ్వాక్రా మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపారని చీరాల వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక ఎన్ఆర్‌పీఎం హైస్కూల్ ప్రాంగణంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేష్ హాజరై మాట్లాడారు. మహిళా పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఏటా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రుణమాఫీ నిధులు అందించారన్నారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలో 957 స్వయం సహాయక సంఘాలకు రూ.6.50 కోట్లు జమ చేశారన్నారు. గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మాత్రమే జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా అన్ని పథకాలు అందరికీ అందుతున్నాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. నియోజకవర్గంలో గతంలో లేని విధంగా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సారథ్యంలో అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు.

చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దాం..

రానున్న ఎన్నికలలో నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని కరణం వెంకటేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయన్నారు. రాష్ట్రంలో సువర్ణ పాలన అందిస్తున్న సీఎం జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకోవాలని, చీరాలలో కూడా వైఎస్సార్ సీపీని గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. అందరూ అందుకు సహకరించాలన్నారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆసరా చెక్కును మహిళలకు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్–2 శిఖా కొల్లి రామసుబ్బులు, మున్సిపల్ డీఈ ఐసయ్య, మెప్మా సీఎంఎం సుబ్రహ్మణ్యం, సీఓలు, ఆర్పీలు, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సత్వరం పరిష్కరించాలి



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా, జేసీ శ్రీధర్

జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

బాపట్ల అర్బన్: స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. తన పరిధిలోని వాటికి కలెక్టర్ పరిష్కార మార్గం చూపారు. స్పందన, జగనన్నకు చెబుదాం వెబ్‌పోర్టల్‌లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని సూచించారు. చీరాల ఆర్డీఓ పరిధిలో ఆరు అర్జీలు పెండింగ్‌లో ఉండడంపై వీడియో సమావేశం ద్వారా ఆయన సమీక్షించారు. అలాగే వివిధ శాఖలో పెండింగ్ దరఖాస్తులపై ఆరా తీశారు. నమోదయ్యే అర్జీలకు గడువులోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయ సంఘం డైరీ ఆవిష్కరణ..

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకారుల సంఘం 2024 డైరీ, క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.అబ్దుల్ సత్తార్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, జిల్లా వ్యవసాయదారుల సంఘం ప్రెసిడెంట్ కె.ధనరాజ్, సెక్రెటరీ కె.వెంకటకృష్ణ, ట్రెజరర్ లోకేశ్వరి పాల్గొన్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.4200, గరిష్ఠ ధర రూ.6000, మోడల్ ధర రూ.5000 వరకు పలికింది.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



వలంటీర్లతో సమన్వయకర్త చిన హనిమిరెడ్డి

వలంటీర్ల ఆత్మీయ సమావేశంలో సమన్వయకర్త చిన హనిమిరెడ్డి

బల్లికురవ: కుల, మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పాలన అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బల్లికురవలో 20 సచివాలయాల్లో పని చేస్తున్న వలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వలంటీర్లు ప్రతి నెలా 1వ తేదీ తెల్లవారుజామునే ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కష్టించి పనిచేస్తున్న వలంటీర్లకు జగనన్న సేవామిత్ర, వజ్ర, రత్నతో ప్రశంస పత్రాలు, పారితోషికం సత్కారాలు, ప్రతి సంవత్సరం అందజేస్తున్నారని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ వలంటీర్ వ్యవస్థను హీనంగా మాట్లాడారని హనిమిరెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా జగనన్నను రెండోసారి, అద్దంకి ఎమ్మెల్యేగా తన గెలుపునకు అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో భాగంగా బల్లికురవ–మార్టూరు, అండబీ రోడ్డులో నక్కబొక్కలపాడు నుంచి నాగరాజుపల్లి వరకు అధ్వానస్థితికి చేరి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని కె.రాజుపాలెం వలంటీర్లు, స్థానికులు చిన హనిమిరెడ్డికి విన్నవించారు. వెంటనే స్పందించిన హనిమిరెడ్డి తాత్కాలిక మరమ్మతులతో రాకపోకలకు ఇబ్బందులు తొలగిస్తానన్నారు. వెంటనే పనులు చేయించే బాధ్యతను నక్కబొక్కబొక్కలపాడు సర్పంచ్ ధూళిపాళ్ల కావ్యకు అప్పగించారు. సమావేశంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, వల్లాపల్లి, కొమ్మినేనివారిపాలెం, కె.రాజుపాలెం, సొసైటీల అధ్యక్షులు మంచా శ్రీనివాసరెడ్డి, దర్శి రామకృష్ణయ్య, ఒంగోలు సుబ్బారావు, పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రథోత్సవం

పిడుగురాళ్ల: ప్రసన్నాంజనేయ స్వామివారి రథోత్సవం సోమవారం అంగరంగ వైభవపేతంగా జరిగింది. 17వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను, రథాన్ని పట్టణంలోని మెయిన్ బజారులో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. అంతే కాకుండా పంచముఖ ప్రసన్నాంజనేయ స్వామివారికి కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రజాశక్తి నగర్‌లో వేంచేసియున్న ప్రసన్నాంజనేయస్వామివారి ఆలయం వద్ద సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలకు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రస్థాపకులు త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఆవరణల్లో సుమారు 70 వేల మందికి పైగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రథ మహోత్సవం....

స్వామివారి రథమహోత్సవం, కల్యాణ మహోత్సవంలో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసి స్వామివారి రథాన్ని లాగి రథమహోత్సవాన్ని ప్రారంభించారు. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. పిడుగురాళ్ల పట్టణ సీఐ ఆంజనేయులు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు పర్యవేక్షించారు.



రథ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

క్లుప్తంగా

అనారోగ్యంతో ఖోఖో జాతీయ క్రీడాకారుడు మృతి



జే.పంగులూరు: మండలంలోని కొండమూరుకు చెందిన ఖోఖో జాతీయ క్రీడాకారుడు వెంకటరెడ్డి (46) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఇరవై సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అనేక పతకాలు సాధించారు. స్పోర్ట్స్ కోటాలో స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్‌లో ఉద్యోగం సాధించారు. అనారోగ్యంతో గతంలో ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర ఖోఖో, ఇండియన్ ఖోఖో అసోసియేషన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. పంగులూరులోని జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆయన శిక్షణ పొందిన ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమి క్రీడాకారులు వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్రీడల్లో రాణిస్తే ఉన్నత భవిష్యత్



సత్తెనపల్లి: విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నతమైన భవిష్యత్‌తో పాటు కుటుంబ సభ్యులకు, పుట్టిన ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర' నియోజకవర్గస్థాయి బాలబాలికల క్రికెట్ పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు, క్రీడాకారిణిలను అభినందించి ట్రోఫీలను, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే అజెండా

- ద్రోణాదులలో రూ.1.73 కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రారంభించిన నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి

మార్టూరు: ప్రజా సంక్షేమం, అభివృద్ధే అజెండాగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చాం కాబట్టే ప్రజల ముందుకు మరోసారి వస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. మండలంలోని ద్రోణాదులలో రూ. 1.73 కోట్లతో పలు అభివృద్ధి పనుల్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుతో గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిన ఘనత సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తిరిగి అధికారానికి చేరువ చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలో పార్టీ విజయకేతనం ఎగురవేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సచివాలయాలు, ఆర్బీకేల భవనాల ప్రారంభం

ఈసందర్భంగా ఆయన గ్రామ పంచాయితీ కార్యాలయం పక్కన రూ.35 లక్షలతో నిర్మించిన సచివాలయం-1 భవనాన్ని ప్రారంభించారు. అదే ప్రాంగణంలో రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని గ్రామ సర్పంచి వంకాయల పాటి భాగ్యారావుతో ఆమంచి ప్రారంభోత్సవం చేయించారు. సమీపంలోని 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆమంచి ప్రారంభించారు. అనంతరం చిమ్మిరి బండ రోడ్డులో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం-2 భవనాన్ని ఆ పక్కనే రూ.24 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్బీకే సెంటర్- 2, అదే ప్రాంగణంలో రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ వెల్‌నెస్ సెంటర్లను ఆమంచి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో రూ.10 లక్షతో సీసీ రోడ్డుతో పాటు ఎస్సీ కాలనీలో రూ.15 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ, వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి. నితిన్, ఏవో కిరణ్‌కుమార్, హెచ్‌వో హనుమంత్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి తస్నీరు శ్రీనివాసరావు, నాయకులు పెంటేల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు పెంటేల సురేష్, పల్లెపోగు ఏసోబు, సొసైటీ చైర్మన్ మాగులూరి రాధాకృష్ణమూర్తి, ఆర్‌బీకే చైర్మన్ ఉప్పలపాటి శ్రీనివాసరావు, పెంటేల శ్రీనివాసరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, పీఎస్ఆర్, ఎంపరాల శ్రీను, పోపూరి వెంకట్రావు, మండల కన్వీనరు పఠాన్ కాలేషావలి, అట్లూరి సుకుందరావు, గర్నెపూడి రవిచంద్, అడపా సుధాకర్‌రెడ్డి, గడ్డం మస్తాన్ వలి, ఉప్పలపాటి తిరుపతిరాజు, కన్నేపల్లి తిరుపతి రాజు, జంపని వీరయ్య పాల్గొన్నారు.



ద్రోణాదుల గ్రామంలో పర్యటిస్తున్న ఆమంచి, స్థానిక నాయకులు, అధికారులు

ఫిర్యాదుదారుల సమస్యలకు తక్షణ పరిష్కారం

అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశం

బాపట్ల టౌన్: ఫిర్యాదుదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారుల్ని ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 58 మంది ఫిర్యాదుదారులు వచ్చి, తమ సమస్యల్ని ఎస్పీకి విన్నవించారు. ఆయన వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే వాటిపై చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారుల్ని ఆదేశించారు. పోలీసు అధికారుల్ని ఆశ్రయించినప్పుడు సమస్య పరిష్కారం అవుతుందనే ధైర్యాన్ని ప్రజల్లో పెంపొందించాలని సూచించారు. చట్టపరిధిలో వారి సమస్యల్ని సాధ్యమైనంత త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదిదారులతో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, సమస్యల పరిష్కరంలో జాప్యం చూపిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డీసీఆర్‌బీ సీఐ మురళీకృష్ణ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

వేంకటేశ్వర సప్తాహ వైభోత్సవాలు ప్రారంభం



గోవింద నామ జప యజ్ఞంలో ఏర్పాటు చేసిన స్వామివారు



సప్తాహలో పాల్గొన్న భక్తులు

భక్తిశ్రద్ధలతో గోవింద నామ జపయజ్ఞం, పూర్ణాహుతి

తెనాలి టౌన్: పట్టణంలోని తాలూకా హైస్కూల్ గ్రౌండ్‌లో శ్రీవిద్యా పీఠం, శ్రీ సాలీ గ్రామ మఠం సంయుక్త ఆధ్వర్యంలో వేంకటేశ్వర సప్తాహ వైభోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గోవింద నామ జపయజ్ఞం పూర్ణాహుతి భక్తిశ్రద్ధలతో గణపతి సచ్చిదానంద స్వామిజీ శిష్య బృందం నిర్వహించింది. బాల స్వామిజీ పర్యవేక్షణలో ఉదయం శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, సుప్రభాత సేవ జరిపారు. సచ్చిదానంద స్వామి శిష్య బృందం సంపూర్ణ భగవద్గీత సహస్ర పారాయణం, లక్ష తులసీ దళార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల స్వామిజీ మాట్లాడుతూ తిరుమలలో శ్రీవారికి సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవ వరకు ఏ విధంగా జరుగుతుందో.. అదే విధంగా తెనాలిలో జరుగుతున్న వైభోత్సవంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం శృంగేరి శారద పీఠం ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి ప్రవచనం ఉంటుందన్నారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని వెల్లడించారు. వైభోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. గోవింద నామార్చనతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. కార్యక్రమంలో మఠం ట్రస్ట్ చైర్మన్ నంబూరి వెంకటకృష్ణమూర్తి, సెక్రటరీ ఉప్పల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ ఎం.రమణయ్య, కోన నాగేశ్వరరావు, రామకృష్ణ, చక్రవర్తి, సీతారామిరెడ్డి, కన్యాకుమారి, అరుణకుమారి, సాలీగ్రామ మఠం, శ్రీ విద్యాపీఠం, జయలక్ష్మి మాతృ మండలి సభ్యులు పాల్గొన్నారు.

మిర్చి యార్డులో రైతు ఉచిత ఫలహార, భోజన పథకం ప్రారంభం

ప్రారంభించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డులో రైతులకు ఉచిత ఫలహారం, భోజన పథకాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సోమవారం ప్రారంభించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే రైతుల కోసం డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా, లేళ్ల అప్పిరెడ్డి యార్డు చైర్మన్‌గా ఉన్న సమయంలో వచ్చిన ప్రతి రైతుకు ఉచిత భోజనం పెట్టాలని నిర్ణయించుకున్నారన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఉచిత భోజనం కొనసాగిస్తూ వస్తున్నారని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉచిత భోజనం మాత్రమే కాదని, అల్పాహారం కూడా అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన రుచికరమైన అల్పాహారం, భోజనం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనంతోపాటు కోడిగుడ్డు కూడా రైతులకు అందిస్తామని తెలిపారు. మార్కెట్ యార్డు ఉన్నతశ్రేణి ఇన్‌చార్జి కార్యదర్శి, మార్కెటింగ్‌శాఖ రీజినల్ సంయుక్త సంచాలకులు కాకుమాను శ్రీనివాసరావు మాట్లాడుతూ యార్డు పాలకవర్గం, యార్డు ఉద్యోగులు, సిబ్బంది, ఎగుమతి, దిగుమతి వ్యాపారుల సమన్వయంతో దేశంలోనే గుంటూరు మార్కెట్ యార్డును ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి అంబటి రాంబాబును యార్డు పాలకవర్గం, అధికారులు సత్కరించి, మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ మరో జాయింట్ డైరెక్టర్ రాజశేఖర్, ఏడీఎం బి.రాజబాబు, యార్డు డైరెక్టర్లు బందలపాటి వెంకటేశ్వరరావు, ఇంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీల అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కరరెడ్డి, యార్డు అధికారులు శివారెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, మిర్చి దిగుమతి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు లేళ్ల పెద అప్పిరెడ్డి, ఎగుమతి వ్యాపారుల సంఘం నాయకులు సాంబశివరావు, కె.సుధాకర్, రామకృష్ణ, శ్రీనివాసరావు, పెద్దఎత్తున మిర్చి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు అల్పాహారం వడ్డిస్తున్న రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు

వజ్రగిరి చిత్రానికి ప్రథమ బహుమతి



వినుకొండ(నూజెండ్ల): విజయవాడ ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీల్లో వినుకొండకు చెందిన ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్ ప్రథమ బహుమతి సాధించారు. రైతుల ఆక్రందన-మిచాంగ్ తుఫాన్ అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో ఆయన గీసిన రైతుల ఆక్రందన చిత్రానికి ఈ బహుమతి వచ్చిందని వివరించారు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకుంటున్న జెస్టిస్‌ను చిత్ర కళాకారులు, రాజకీయ ప్రముఖులు, కవులు, రచయితలు, కళాకారులు, పాస్టర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

గుంటూరు స్టాల్‌కు మొదటి స్థానం

నెహ్రూనగర్: గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవాల్లో గుంటూరు నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన 'సమర్ధంగా వ్యర్థాల నిర్వహణ' స్టాల్‌కి మొదటి స్థానం దక్కిందని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి శంకరన్ హాల్లో అవార్డును ప్రకటించి, మెమెంటోని అందజేశారు. ఈ సందర్భంగా డెప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఎంహెచ్‌ఓ (ఎఫ్ఏసీ) మధుసూదన్ కమిషనర్‌ను ఆమె చాంబర్‌లో కలిసి మెమెంటోను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాల్లో జిల్లా స్థాయిలో నగరపాలక సంస్థ స్టాల్‌కి మొదటి స్థానం దక్కడం ఆనందంగా ఉందన్నారు. స్టాల్‌లో గుంటూరు నగరంలో ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల ద్వారా క్లస్టర్, విండ్రో, వర్మి కంపోస్ట్ ద్వారా ఎరువు తయారీ, పొడి చెత్త రీ సైక్లింగ్, మిగిలిన చెత్తను జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కి తరలించడం వంటి అంశాలను ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. ప్రజల సహకారంతో వ్యర్థాల నిర్వహణ సాంకేతిక విధానం ద్వారా సమర్ధంగా చేస్తున్న తీరును ఎల్ఈడీ ద్వారా చేసిన ప్రదర్శనకు జిల్లా స్థాయిలో మొదటి స్థానం లభించిందన్నారు. ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంక్ నగరపాలక సంస్థకు వచ్చిందని, జిల్లా స్థాయిలో అందిన తొలి స్థానం స్ఫూర్తితో రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని మరింత స్వచ్ఛ నగరంగా మార్చుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు.



కమిషనర్‌కు మెమెంటో అందజేస్తున్న డెప్యూటీ కమిషనర్, ఎంహెచ్‌ఓ

దుర్గారావు మరణంతో పోలీసులకు సంబంధం లేదు

- కేసుని పక్కదారి పట్టించే వారిపై చర్యలు తప్పవు
- హెచ్చరించిన సీఐలు షేక్ షమీముల్లా, పి.శరత్‌బాబు



మాచర్ల రూరల్: చేపల పుట్టిల ద్వారా తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యాన్ని తీసుకొచ్చి విక్రయించే కేసులో నిందితుడిగా ఉన్న చౌడుపల్లి దుర్గారావు (40) మృతిని రాజకీయం చేస్తూ పోలీసులను పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్, అర్బన్ సీఐలు షేక్ షమీముల్లా, పి.శరత్‌బాబులు హెచ్చరించారు. సోమవారం రాత్రి విలేకరుల తో మాట్లాడుతూ వెల్దుర్తి మండలం మరసపెంట గ్రామానికి చెందిన చౌడుపల్లి దుర్గారావు ఆదివారం తెల్లవారుఝామున చేపల వేటకు వెళ్లాడు. అక్కడ మర పడవ తాడు మెడకు చుట్టుకుని తిరగబడి నీళ్లల్లో పడి చనిపోయాడని, తానే నీటిలో నుంచి బయటకు తీసుకొచ్చినట్లు మృతుడి బావమరిది బ్రహ్మాజీ తమకు మొదట సమాచారం ఇచ్చాడన్నారు. నీళ్లలో నుంచి దుర్గారావు మృతదేహాన్ని తీసుకొచ్చేటప్పుడు అక్కడున్న వారు వీడియోను తీశారని, బావమరిది బ్రహ్మాజీ దుర్గారావు ప్రమాదవశాత్తు చనిపోయాడని స్వయంగా వివరించారు. విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎస్ఐ శ్రీహరి కేసు పరిశీలనకు వెళ్లగా ఆ ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకులు వజ్రం నాయక్, రెడ్యా నాయక్‌లు దుర్గారావు ఉరివేసుకుని చనిపోయాడంటూ తప్పుడు ప్రచారాన్ని సృష్టించి శవానికి మెడకు తాడు చుట్టి ఆత్మహత్యకు పాల్పడినట్లు చిత్రీకరించేందుకు ప్రయత్నించి వెల్దుర్తి పోలీసు స్టేషన్ వద్దకు తీసుకొచ్చి ధర్నా చేశారని వివరించారు. ముందుగా కృష్ణానదిలో నుంచి దుర్గారావు శవాన్ని తీసుకొచ్చేటప్పుడు ఎటువంటి తాడు లేదని, మెడలో గొలుసు కూడా ఉందన్నారు. స్టేషన్ వద్ద ధర్నా చేసేటప్పుడు మెడకు తాడు ఉంచి మెడలో చెయిన్ లేకపోవటం పై ఇది కేవలం రాజకీయంగా పోలీసులను వాడుకొని కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడమేనన్నారు. దుర్గారావు తెలంగాణా నుంచి అక్రమంగా మద్యం తీసుకొచ్చే కేసులో నిందితుడని, హై కోర్టు నుంచి కండీషన్ బెయిల్ తెచ్చుకున్నాడని వివరించారు. పోలీసులకు భార్య ఇచ్చిన రిపోర్టుకు, బావమరిది బ్రహ్మాజీ రిపోర్టుకు చాలా తేడా ఉందని, మొదట నీళ్లలో పడి చనిపోయినట్లు చెప్పిందన్నారు. ఆ తరువాత టీడీపీకి చెందిన వ్యక్తులు భార్యపై ఒత్తిడి తీసుకొచ్చి కేసును పక్కదారి పట్టించేందుకు వారికి అనుకూలంగా మార్చినట్లు తెలిసిందన్నారు. విచారణలో కాల్ రికార్డ్స్‌ను పరిశీలిస్తున్నామన్నారు. భార్యా భర్తల మధ్య మనస్పర్ధలతో పాటు బావమరిది బ్రహ్మాజితోనూ విభేదాలున్నట్లు గ్రామస్తుల ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఈ విషయంలో కేసును తప్పుదారి పట్టిస్తూ పోలీసులపై నిందలు మోపుతూ వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా టీడీపీకి చెందిన నాయకులు వ్యవహరించటం సరైన పద్ధతి కాదని సూచించారు.

పథకం ప్రకారమే టీడీపీ రౌడీ మూకల దాడి

సత్తెనపల్లి: ముప్పాళ్ల మండలం తొండపిలో వైఎస్సార్ సీపీకి చెందిన ముస్లిం సోదరులపై టీడీపీ రౌడీ మూకలు పథకం ప్రకారం దాడి చేశాయని వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల నుంచి చూశామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ 20 కార్లతో ర్యాలీగా వెళ్లారని, ఆ కారుల్లో కర్రలు, కత్తులు, రాళ్లు తీసుకొని వెళ్లారన్నారు. తొండపి గ్రామంలో కొంత మంది టీడీపీ రౌడీ మూకలతో కలిసి బజారులో రాళ్లు విసురుకుంటూ వెళ్లారన్నారు. మీటింగు జరిగే ప్రదేశం వేరని, గొడవ జరిగిన ప్రదేశం వేరన్నారు. అక్కడ ఉన్నటువంటి ముస్లిం సోదరుల బజారుకు వెళ్లి మీరంతా వైఎస్సార్ సీపీకి సపోర్టు చేయడమేమిటి అంటూ రాళ్లు విసిరారన్నారు. ఈ క్రమంలో జరిగిన దాడిలో వైఎస్సార్ సీపీకి చెందిన ఇరువురు కార్యకర్తలకు గాయాలై సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ విధమైన భౌతిక దాడులకు దిగడం దురదృష్టకరమన్నారు. ప్రజాక్షేత్రంలో ఎవరి బలం ఏమిటో ఓటు ద్వారా చూసుకోవాలని తెలిపారు.

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి 12 నెలల జైలు శిక్ష

నగరంపాలెం: మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి 12 నెలల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ గుంటూరు రెండో ఏజేసీజే కోర్ట్ జడ్జి తీర్పు వెలువరించారు. జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ సోమవారం కేసు వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు. లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ మహిళతో సంపత్ నగర్ వాసి కొండాపాలపర్తి శ్రీనివాస్ అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అతడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాహ్నవి ప్రాసిక్యూషన్ తరపున వాదించగా, కేసులో దర్యాప్తు అధికారి ఎస్ఐ బాబూరావు ప్రస్తుతం సీసీఎస్‌లో ఉన్నారు. ఈ కేసులో గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా విచారణ చేపట్టి సాక్ష్యాధారాలతో నిందితుడిపై నేర నిరూపణ కావడంతో శిక్ష విధించారు.